సంతాప సభలో మాట్లాడుతున్న సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరిశంకర్

ఉద్యమ స్ఫూర్తిని నింపిన విజయ్‌కుమార్

● సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరిశంకర్

కోదాడ రూరల్, అక్టోబర్ 2 : తెలంగాణ సరిహద్దు కోదాడ ప్రాంతంలో మలిదశ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నింపిన ఘనత వక్కంతుల విజయ్‌కుమార్‌కే దక్కుతుందని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరిశంకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని తమ్మర శివారులోని సీతరామయ్య ఫంక్షణ్ హాల్‌లో కోదాడ బార్ అసోసియేసన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయ్ కుమార్ సంతాప సభలో ఆయన మాట్లాడారు. కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ కోదాడలో విజయ్‌కుమార్ విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానన్నారు. కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, దొడ్డ నారాయణరావు, రాయపూడి చిన్ని, గంధం బంగారు, పెదనాటి వెంకటేశ్వరావు, గట్ల నరసింహరావు, ఓరుగంటి ప్రభాకర్, వంగవీటి రామరావు, చందు నాగేశ్వరావు, కనగాల వెంకటరామయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో నిత్యపూజల కోలాహలం

యాదగిరిగుట్ట, అక్టోబర్ 2 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో సోమవారం నిత్యపూజలు కొనసాగాయి. గాంధీ జయంతి సందర్భంగా సెలవు కావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఆలయ మాఢ వీధులు, క్యూ కాంప్లెక్స్ భక్తులతో కిక్కిరిసింది. ధర్మదర్శనానికి 3 గంటలు, వీఐపీ దర్శనానికి 2 గంటల సమయం పట్టింది. స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. స్వయంభూ నారసింహుడికి నిత్యోత్సవాలు తెల్ల వారుజామూనే ప్రారంభమయ్యాయి. ఉదయం 3.30 గంటలకు సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపారు. స్వామి, అమ్మవార్లకు తిరువారాధన, బాలభోగం జరిపారు. భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించారు. ఉదయం వెలుపలి ప్రాకార మండపంలో శ్రీసుదర్శన నారసింహహోమం నిర్వహించారు. స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన జరిపారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకారంలో స్వామి, అమ్మవార్లను గజవాహనంపై ఊరేగించారు. అనంతరం నిత్య తిరుకల్యాణోత్సవం జరిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు నిరాటకంగా కొనసాగాయి. స్వామివారిని 40వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలుపుకొని శ్రీవారి ఖజానాకు రూ. 56,18,814 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ ఎన్.గీత, అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి తెలిపారు.

స్వామి, అమ్మవార్లను గజవాహనంపై ఊరేగిస్తున్న అర్చకులు

క్యూలైన్లలో నిలబడ్డ భక్తులు

ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు

బీఆర్ఎస్ నడిగూడెం గ్రామ కమిటీ ఎన్నిక

నడిగూడెం, అక్టోబరు 2: బీఆర్ఎస్ నడిగూడెం గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా బోనగిరి ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా కాసాని సతీశ్, రైతు బంధు సమితి అధ్యక్షుడిగా నక్కా సైదులును ఎన్నుకున్నారు. ఈసందర్భంగా బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వెంకట్‌రెడ్డి సేవలు మరువలేనివి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సిరెడ్డి

నడిగూడెం, అక్టోబరు 2 : నడిగూడెం పీఏసీఎస్ అభివృద్ధికి మాజీ సింగిల్ విండో చైర్మన్ బూతుకూరి పెద్ద వెంకట్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి అన్నారు. సోమవారం వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవబత్తిని సురేశ్‌ప్రసాద్, యాతాకుల మధుబాబు, వెంకటరెడ్డి, వీరస్వామి, తిప్పిరెడ్డి, ఏనుగుల వీరాంజనేయులు, సందీప్, కొండల్‌రావు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు

మునగాల, అక్టోబరు 2 : మండలంలోని కొక్కిరేణి గ్రామంలో కేవీపీఎస్ ఆవిర్భావం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు సంఘం జెండా ఎగురవేసి మాట్లాడారు. కుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ముల్కలపల్లి మైసయ్య, సైదులు, వట్టెపు కోటయ్య, ఉదయ్‌కుమార్, యల్లమ్మ, సాత్విక్, నాగయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 2 : ఉమ్మడి నల్లగొండ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా పోటీల్లో మండలంలోని జూలూరు జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బాలికల విభాగంలో సంజన, శరణ్య, బాలుర విభాగంలో పి.మల్లేశ్, 45 సంవత్సరాల విభాగంలో పాఠశాల పీఈటీ ఈ.శ్రీనివాస్ ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన నలుగురు ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రంథాలయ నిర్మాణానికి నిధులు మంజూరు

చిలుకూరు గ్రంథాలయ నిర్మాణానికి నిధుల మంజూరు ప్రొసిడింగ్ కాపీని గ్రంథాలయ చైర్మన్‌కు అందిస్తున్న ఎంపీపీ ప్రశాంతి, జడ్పీటీసీ శిరీష

చిలుకూరు, అక్టోబరు 2 : చిలుకూరు బాపూజీ శాఖ గ్రంథాలయ భవన నిర్మాణానికి ఎంపీడీఓ కార్యాలయం నుంచి రూ.5లక్షల మంజూరు చేసినట్లుగా ఎంపీపీ బండ్ల ప్రశాంతీకోటయ్య తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో భవన నిర్మాణానికి రూ. 5లక్షల ప్రోసిడింగ్‌ను చైర్మన్, కార్యదర్శి అంబాల వెంకటేశ్వర్లు, పిల్లుట్ల కృష్ణయ్యకు ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు జానిమియా, ఎంపీడీఓ ఈదయ్య, సర్పంచ్ కొడారు బాబు, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు దొడ్డా సురేశ్‌బాబు, గుండు వెంకటేశ్వర్లు, కొల్లు సత్యనారాయణ, సిరాపురపు భిక్షం పాల్గొన్నారు.

ఘర్షణలో వ్యక్తి మృతి

బీబీనగర్, అక్టోబర్ 2 : మండలంలోని జమీలాపేట్‌లో సోమవారం జరిగిన ఘర్షణలో వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ యుగేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జమీలాపేట్ గ్రామానికి చెందిన సయ్యద్ సలీమ్ తాను అద్దెకు ఉంటున్న ఇంటిని శుభ్రం చేస్తున్నాడు. అదే భవనంలో పైఅంతస్తులో తాపీకార్మికులు లలిత్, అమర్ నిర్మాణ పనులు చేస్తూ నివాసం ఉంటున్నారు. వారిద్దరూ మురుగు, మట్టి కాళ్లతో సలీం శుభ్రం చేసిన వరండా నుంచి పైఅంతస్తుకు వెళ్లారు. గమనించిన సలీం వారిని ప్రశ్నించడంతో వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో లలిత్, అమర్, సలీమ్‌తో గొడవ పడి చేతులతో గోడవైపు నెట్టారు. దాంతో సలీమ్ గోడకు ఢీకొని నేలపై పడిపోయాడు. గమనించిన సలీం భార్య ఘర్షణను ఆపి ఆయనను ఇంటికి తీసుకెళ్లింది. వైద్యుడి పిలిపించడంతో ఆయన ఇంటికి చేరుకుని సలీమ్‌ను పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. అప్పటికే నిందితులు లలిత్, అమర్ అక్కడి నుంచి పరారయ్యారు. సలీం కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రాజాపేట, అక్టోబర్ 2 : మండలంలోని చల్లూరు జడ్పీహెచ్ఎస్‌లో 2007-08 బ్యాచ్ విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన తోటి మిత్రుడు మాదగాని పరశురాములుకు రూ.40 వేలు, అనారోగ్యంతో మృతి చెందిన చిరంజీవి కుమారుడికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ వంచ ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాకాల కిష్టఫర్, జోసోఫ్, నజీర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

లియాఫీ జెండాను ఆవిష్కరిస్తున్న మోహన్‌రెడ్డి

ఏజెంట్ల సమస్యలపై రాజీలేని పోరాటం

● కోదాడ లియాఫీ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

కోదాడ టౌన్, అక్టోబర్ 2 : ఏజెంట్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని కోదాడ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) అసోసియేషన్ అధ్యక్షుడు కంజుల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం సంస్థ 59వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బాలాజీనగర్‌లో కార్యాలయం వద్ద జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కార్యదర్శి మల్లేశ్, కోశాధికారి సోందుమియా, గౌరవాధ్యక్షుడు వెంకటాద్రి, కాంతారావు, రమణారెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777196	తొటపల్లి: 9182777638